వార్త నిర్భయం లో రిపోర్టర్లు కావలెను
సమాజం పట్ల అవగాహన, ప్రజా సమస్యలను ఎత్తిచూపగలిగే చైతన్యం ఉన్నవారికి ఇదే ఆహ్వానం..
తెలంగాణ& ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేసేందుకు విలేకరులు కావలెను
సంచలనాల కథనాలతో సరికొత్త జర్నలిజం విలువలతో మీడియారంగంలో కొత్త శకం..
వార్తను వార్త లాగారాసే దమ్మున్న జర్నలిజంతో..చైర్మన్ ,ఎడిటర్ కాడేపాగు అశోక్ నేతృత్వంలో
వార్త నిర్భయం
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ
సంప్రదించవల్సిన ఫోన్ నెం: 9949490828

తెలుగు దినపత్రిక
# వార్త నిర్భయం
సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!
www.vaarhtanirbhayam.com
ఎడిటర్ కాడేపాగు అశోక్
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 184 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ ఆదివారం- 31 - మే - 2026
Published From Kurnool : Circulated at `Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

### రాజస్థాన్ లో ఇసుక తుపాన్ బీభత్సం
## పట్టపగలే చిమ్మచీకట్లు!



- రాజస్థాన్ లోని చురు, బికనేర్ ప్రాంతాల్లో చెలరేగిన ఇసుక తుపాన్
- ఆ తరువాత కురిసిన భారీ వడగళ్ల వాన

ఢిల్లి : రాజస్థాన్‌లో ఇసుక తుపాను బీభత్సం సృష్టించింది. చురు, బికనేర్ ప్రాంతాలను ఇసుక తుపాను అతలాకుతలం చేసింది. సునామీ తరహాలో భారీ ఈదురు గాలులతో నివాస ప్రాంతాలను ఇసుక ముంచెత్తింది. ఇసుక తుపానుకు వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తుపాను ధాటికి పట్టపగలే చిమ్మచీకట్లు కమ్ముకున్నాయి.

### పాకిస్తాన్ దెబ్బకు నరేంద్ర మోడీ తోక ముడిచాడా..
## మీకో దండం రా అయ్యా

- కుక్కకు సింహం లాంటి ఎలివేషన్ ఇస్తే ఎలా ఉంటుంది..
- బురదలో దొర్లే పందిని సింహాసనం మీద కూర్చోబెడితే ఎలా ఉంటుంది..
- పాకిస్తాన్ విషయంలో ఓవర్గం మీడియా చేస్తున్న అతి కూడా ఇలానే ఉంది.



ఢిల్లి :అసలే ఆ దేశానికి ఆర్థిక వనరులు లేవు. ప్రజల మీద విపరీతమైన ఒత్తిడి పెంచుతున్నారు. దారుణంగా పన్నులు వేస్తున్నారు. అప్పులు తీర్చే మార్గం లేక ఉన్న ఆ కాస్త ఫారెక్స్ నిల్వల నుంచి చెల్లిస్తోంది. యూఏఈ పాకిస్తాన్ దేశస్థులను తమ దేశం నుంచి వెళ్లగొడుతోంది. ఐఎంఎఫ్ బెల్ అవుట్ ఇవ్వకుండా పాకిస్తాన్ సహనాన్ని పరీక్షిస్తోంది. బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ పాకిస్తాన్ మీద బీభత్సంగా దెబ్బ కొడుతోంది. చివరికి గల్ఫ్ దేశాలు కూడా పాకిస్తాన్ దేశాన్ని నమ్మడం లేదు. ఉగ్రవాదులు కూడా అబ్రహం అకార్డ్స్ విషయంలో పాకిస్తాన్ పాలకులను బెదిరిస్తున్నారు. తిక్క తిక్కగా ప్రవర్తిస్తే చుక్కలు చూస్తారంటూ హెచ్చరిస్తున్నారు. అమెరికాతో అంట కాగితే ఖబర్దార్ అంటూ ప్రకటనలు చేస్తున్నారు. ఇన్ని రకాలుగా ఇబ్బంది పడుతున్న పాకిస్తాన్ ఏ విధంగా బలమైన శక్తిగా ఎదుగుతోంది.. ఏ స్థాయిలో ఆ దేశానికి అనుకూలంగా అన్ని పరిస్థితులు ఉన్నాయి.. మిగతా..2లో

### కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్
## జూన్ 3న ప్రమాణస్వీకారం

- జూన్ 3న డీకే ప్రమాణస్వీకారం
- స్వయంగా ప్రకటించిన కేపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్


ఢిల్లి : కర్ణాటక తదుపరి ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ పగ్గాలు చేపట్టనున్నారు. శనివారం సాయంత్రం బెంగళూరులో జరిగిన కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ సీఎం సిద్ధరామయ్య డీకే పేరును ప్రతిపాదించగా ఎమ్మెల్యేలంతా సమర్థించారు. దీంతో కర్ణాటక కాంగ్రెస్ సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏఐసీసీ పరిశీలకులు ప్రకటించారు. అయితే కేవలం పది నిమిషాల్లోనే సీఎల్పీ భేటీ ముగియడం గమనార్హం.



**జూన్ 3న ప్రమాణ స్వీకారం**

కర్ణాటక కొత్త ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రమాణస్వీకారోత్సవం జూన్ 3న జరగనుంది. ఈ విషయాన్ని కర్ణాటక కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు జీసీ చంద్రశేఖర్ ప్రకటించారు. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారోత్సవం లోక్‌భవన్‌లో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిరాడంబరంగా నిర్వహించాలనే ఉద్దేశంతోనే సీఎం ప్రమాణస్వీకారోత్సవ వేదికను లోక్‌భవన్‌కు మార్చినట్లు చంద్రశేఖర్ చెప్పారు. మిగతా..2లో

### మోటార్లకు మీటర్లు పెడితే
## ఎన్నికల్లో పోటీ చేయం



- బీఆర్ఎస్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్
- ఉచిత విద్యుత్ కొనసాగిస్తే బీఆర్ఎస్ ఎన్నికల నుంచి తప్పుకుంటుందా అని ప్రశ్న
- కేసీఆర్ రైతుల ముసుగులో రాజకీయ లబ్ది కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శ

హైదరాబాద్: బీఆర్ఎస్ కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు

### కాంట్రాక్టు వ్యవస్థలో అన్యాయం జరుగుతోంది..
## ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

- హైదరాబాద్‌లో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నిర్వహించిన ధర్నాకు .
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.



హైదరాబాద్, మే 30: నగరంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నిర్వహించిన ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ.. కాంట్రాక్టర్ల సమస్యలు, హామీల అమలు తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..'కేసీఆర్ హయాంలో అధికారులకు స్వేచ్ఛనిచ్చి పని చేయమని చెప్పారు. ఒక్కో విద్యార్థి మీద ప్రత్యేక దృష్టి పెట్టి తొమ్మిదిన్నర ఏళ్ళు చదివించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారు. రేవంత్.. పేమెంట్ కోటాలో సీఎం పదవి తెచ్చుకున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుడతారా అని సీఎం అంటున్నాడు. మిగతా..2లో

### రైతు ముసుగులో కేసీఆర్ రాజకీయం



- రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా
- తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ఆయన ప్రశ్నించారు.
- రైతు ముసుగులో కేసీఆర్ రాజకీయం: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మే 30: తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా

## ఐఎండీ చల్లని కబురు-రుతుపవనాలు వచ్చేస్తున్నాయ్..!



వేసవి ప్రతాపంతో అల్లాడుతున్న ప్రజలు.. నైరుతి రుతుపవనాల రాక కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అనేక వాతావరణ అంచనాలు రుతుపవనాలు జూన్ 2-4 మధ్య వస్తాయని అంచనా వేశాయి. దీనికి అనుగుణంగానే జూన్ 3 కల్లా కేరళను నైరుతి రుతుపవనాలు తాకబోతున్నట్లు భారత వాతావరణ విభాగం ఇవాళ వెల్లడించింది. గతంలో ఐఎండీ నైరుతి రుతుపవనాలు మే 26న ముందుగానే వస్తాయని అంచనా వేసినా ఆలస్యమైంది. రేపు, ఎల్లుండి వీళ్లకు ఎండలు-వాళ్లకు వర్షాలు..! మిగతా..2లో

## తెలంగాణ ఎడ్‌సెట్ 2026 ఫలితాలు విడుదల



- 96.95 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణత
- బానోత్ అజిత్ సాయికి మొదటి ర్యాంకు
- అధికారిక వెబ్‌సైట్‌లో ర్యాంక్ కార్డులు

హైదరాబాద్: తెలంగాణలో బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ ఎడ్‌సెట్-2026 ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి ఈ ఫలితాలను వెల్లడించారు. ఈ పరీక్షలో మొత్తం 96.95 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు వారు తెలిపారు. ఈ ఏడాది ఎడ్‌సెట్‌కు మొత్తం 35,600 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, మిగతా..2లో

### ఖరీఫ్ సాగునీటి సరఫరాపై
## కీలక నిర్ణయాలు




- మే 31 నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీరు విడుదల చేయాలని నిర్ణయం
- సాగునీటికి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటామన్న దుర్గేష్
- నాట్లు వేసుకునేందుకు రైతులు సిద్ధం కావాలని సూచన

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించేందుకు

### గొడ్డలితో రాజకీయాలు చేస్తారా
## ఇలాంటివాళ్లు ప్రజాస్వామ్యానికి పనికిరారు

- సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారన్న చంద్రబాబు
- ప్రజాస్వామ్యానికి ఇలాంటి వాళ్లు పనికిరారని వ్యాఖ్య



అమరావతి : గొడ్డలి పార్టీ అని ప్రజల్లోకి వెళ్లే కొద్ది సైకోలో ఫ్రస్ట్రేషన్ పెరుగుతోందని సీఎం చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారని చెప్పారు.'వైఎస్సార్సీపీ నెవ్వర్ ఎగైన్ , ఎన్డీయే ఎగైన్ అండ్ ఎగైన్ ' అనేది కూడా ప్రజల నినాదంగా మారుతోందని వెల్లడించారు. ఇప్పుడు వెలుగులోకి వస్తున్న వైఎస్ కుటుంబ అరాచకాలు తనకు కూడా కొన్ని తెలియవన్నారు. 30 ఏళ్ల క్రితమే కడప జిల్లాలో పాలెగాళ్ల రాజ్యంపై వేసిన పుస్తకాన్ని ఇప్పుడు అందరూ చదువుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యానికి ఇలాంటి వాళ్లు పనికిరారని స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో తాజా రాజకీయ పరిణామాలపై చంద్రబాబు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. నక్సలైట్లు గన్‌తో రాజ్యాధికారాన్ని సాధించలేరని చంద్రబాబు పేర్కొన్నారు. అలాంటిది వీళ్లు గొడ్డలితో ఎలా రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు. హత్య రాజకీయాలు చేసిన వారు రాష్ట్రాన్ని పరిపాలించవచ్చు? కానీ బాధితులు మాత్రం జిల్లా రాజకీయాలు చేయకూడ దన్నట్లుగా? వీరి సిద్దాంతం ఉందని విమర్శించారు. వివేకా హత్య కేసులో సునీత పోరాటంలో న్యాయం ఉందన్నారు. తన తండ్రిని ఎవరు చంపారో తెలుసుకునే హక్కు ఆమెకు ఉందని తెలిపారు. సునీత పోరాటం కారణంగానే ఇప్పటికీ వివేకా హత్య కేసు సజీవంగా ఉందని చెప్పారు. నేటి తరానికి కూడా వీళ్ల హత్య రాజకీయాలు తెలుస్తున్నాయని మిగతా..2లో

### జిందాల్ 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్‌ను
## సందర్శించిన పవన్ కల్యాణ్..
### అధికారులకు కీలక ఆదేశాలు!



- పల్నాడు జిల్లా కొండవీడు పరిధిలోని జిందాల్ 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందర్శించారు.
- ఈ సందర్భంగా అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు..

అమరావతి, మే 30: పల్నాడు జిల్లా కొండవీడు పరిధిలోని జిందాల్ 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లో చెత్తను సేకరించడం దగ్గర నుంచి బాయిలర్‌లో అది బూడిదగా మారే వరకూ.. ప్రక్రియను ఆసక్తిగా పరిశీలించారు. చెత్త నుంచి విద్యుత్ తయారీ విధానంపై మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

# ఖరీఫ్ సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు

నీటిపారుదల సలహా మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు కందుల దుర్గేష్ తెలిపారు. ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ. 148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి సూచించారు.

# పాకిస్తాన్ దెబ్బకు నరేంద్ర మోడీ తోక ముడిచాడా.. మీకో దండం రా అయ్యా

కానీ ఇవేవీ కొన్ని మీడియా సంస్థలకు పట్టవు. వాటికి కావాల్సింది కేవలం భారత వ్యతిరేకత. అందువల్లే పాకిస్తాన్ దేశాన్ని గొప్పగా కీర్తిస్తున్నాయి. పుల్వామా ఎటాక్.. పహల్గామ్ దాడి భద్రతాపరమైన లోపాల వల్ల జరిగాయట.. అందులో ఉగ్రవాదుల దుర్మార్గం ఏదీ లేదట. పైగా వీటికి సాక్షాలను అంతర్జాతీయ సమాజం ముందు ఉంచడంలో భారత్ విఫలమైందట. అప్పట్లో కేరళలో జరిగిన సమావేశంలో పాకిస్తాన్ దేశాన్ని ప్రపంచం నుంచి ఒంటరి చేస్తామని నరేంద్ర మోడీ చేసిన ప్రకటన మీద నిలబడలేదట. పైగా ఇప్పుడు చైనా, అమెరికా పాకిస్తాన్ దేశానికి అండగా ఉంటున్నాయట. ఈ విషయంలో నరేంద్ర మోడీ ఏమి చేయలేకపోతున్నారట. చైనా అనేది సామ్రాజ్యవాదం దేశం. అమెరికా అనేది సైతాన్ దేశం. ఈ రెండు దేశాలకు కేవలం వనరులు.. తాము చెప్పినట్టు ఆడించే వత్తాసు పాలకులు మాత్రమే కావాలి. అందువల్లే పాకిస్తాన్ దేశంతో ఇవి స్నేహం నటిస్తున్నాయి. ఒకవేళ ఇదంతా నిజమే అనుకుంటే ట్రంప్ ఎందుకు పాకిస్తాన్ లో పర్యటించడం లేదు.. చైనా అధ్యక్షుడు ఎందుకు పాకిస్తాన్ వెళ్లడం లేదు.. స్థూలంగా పాకిస్తాన్లో ఉన్న వనరులు ఈ రెండు దేశాలకు కావాలి. పైగా భారత్ మీద పెత్తనం సాగించాలని అమెరికాకు, డ్రాగన్ దేశానికి ఒక స్థావరం కావాలి. అందువల్లే పాకిస్తాన్ దేశంతో అవి స్నేహం నటిస్తున్నాయి. ఒకసారి తేడా కొడితే పాకిస్తాన్ దేశాన్ని అవి ఏం చేయాలో అదే చేస్తాయి. చైనా అవసరం లేకుండా.. అమెరికాతో సంబంధం లేకుండా భారత్ ఏమైనా చేయగలుగుతుంది.. అది పాకిస్తాన్ వల్ల అవుతుందా.. అమెరికా దయ లేకపోతే.. చైనా బిచ్చం వెయ్యకపోతే పాకిస్తాన్ బతికే పరిస్థితి లేదు.. చివరికి చీనాబ్ నది నుంచి నీళ్లు వదలకపోతే పాకిస్తాన్ ఎడారి అవుతుంది.. ఇన్ని తెలిసిన కూడా మీడియా సంస్థలు పాకిస్తాన్ దేశానికి అనుకూలంగా రాస్తున్నాయి అంటే ఇది మామూలు పైత్యం కాదు. ఎన్ని రకాల మందులు వాడినా ఇది తగ్గదు.

## కాంట్రాక్టు వ్యవస్థలో అన్యాయం జరుగుతోంది..

# ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

మూడు నెలల్లో పిల్లలు పుట్టరని తెలుసు.. 30నెలల్లో కూడా పిల్లలు పుట్టకుంటే ఏమంటారు? కాంట్రాక్టులన్నీ సీఎం బామ్మర్దికి, మంత్రి పొంగులేటి కొడుకుకు వస్తున్నాయి. ముఖం బాగాలేక అద్దం పగుల కొట్టినట్లు ఉంది పరిస్థితి . కేసీఆర్ అప్పుల పాలు చేశారు అంటున్నాడు. కేసీఆర్ అప్పు చేసి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారు. ఢిల్లీకి పోదాం.. జీవో నెంబర్ 17 రద్దు అయ్యేవరకు పోరాడుదాం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. సెక్యూరిటీ లేకుండా రోడ్డు మీదకు రండి.. మీకు పరిస్థితి తెలుస్తుంది. మళ్ళీ 2028లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది' అని కేటీఆర్ అన్నారు.

# మోటార్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీ చేయం

ఉచిత విద్యుత్ నిలిపివేస్తే తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ కొనసాగిస్తే బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ రైతుల ముసుగులో రాజకీయ లబ్ధికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నామని, ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నామని అన్నారు. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందని వెల్లడించారు.

# తెలంగాణ ఎడ్‌సెట్ 2026 ఫలితాలు విడుదల

వారిలో 29,342 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 28,446 మంది అర్హత సాధించినట్లు ప్రకటించారు. బానోత్ అజిత్ సాయి ప్రథమ ర్యాంకు సాధించి టాపర్‌గా నిలిచారు. ఎడ్‌సెట్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లో రెండేళ్ల బీఈడీ కోర్సులో చేరేందుకు అర్హులు. అభ్యర్థులు తమ ర్యాంక్ కార్డులను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు.

# రైతు ముసుగులో కేసీఆర్ రాజకీయం

తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ధి కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి బస్సులు వేసుకుని వెళ్తే, తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని ఆయన హెచ్చరించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ప్రధాని మోదీ మాటలు చెబుతున్నా, తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆక్షేపించారు. గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీదేనని ఆరోపించిన సీఎం, హరీష్ రావు ఇదులకుంట చెరువు అక్రమాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ప్రాంతీయ, కుల వివాదాలు చేయడం బుద్ధిలేనితనమని, తన దృష్టి అంతా అభివృద్ధి పైనే ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# విశ్వగురువు అని ప్రగల్భాలు పలకడమే- ఒక్క పరీక్ష కూడా సరిగ్గా నిర్వహించలేరు"- మోదీపై రాహుల్ విమర్శలు

### దేశంలో విద్యావ్యవస్థ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయింది

### దేశానికి చదువుకున్న ప్రధానమంత్రి అవసరం ఎంతైనా ఉంది

ఢిల్లీ : దేశ విద్యావ్యవస్థను ప్రధాని నరేంద్ర మోదీ పూర్తిగా నాశనం చేశారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారం తీవ్ర విమర్శలు చేశారు. ఒకవైపు దేశాన్ని విశ్వగురువుగా చెప్పుకుంటున్న మోదీ సర్కార్ , కనీసం ఒక్క పరీక్షను కూడా సరిగ్గా నిర్వహించలేకపోతోందని ఆయన ఆరోపించారు. అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం శనివారం భారతదేశ వ్యాప్తంగా 'సీయూఈటీ-యూజీ 2026 పరీక్ష' నిర్వహించారు. అయితే సాంకేతిక సమస్యలు తలెత్తడంతో కొన్ని కేంద్రాల్లో పరీక్ష ఆలస్యమైందని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టీఏ) ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ, ప్రధాని మోదీని ఉద్దేశించి ఎక్స్ వేదికగా ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీబీఎస్ ఈ, ఎస్ ఎస్ సీ, నేడు సీయూఈటీ. మొత్తం నాలుగు పరీక్షలు, ఒక కోటి మంది విద్యార్థులు. ఒక్క పరీక్షను కూడా నిజాయితీగా నిర్వహించలేకపోయారు. తాము విశ్వగురువు అని ప్రగల్భాలు పలుకుతున్నారు. కానీ దేశంలో కనీసం ఒక్క పరీక్షను కూడా నిర్వహించే సామర్థ్యం లేదు. మోదీజీ మొత్తం విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేశారు. అయితే మీరు ఏ తరం భవిష్యత్తునైతే పాడు చేశారో, అదే తరం మిమ్మల్ని నిలదీస్తుంది. జవాబుదారీలను చేస్తుంది."

– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత.


ఇంతకు ముందు కూడా రాహుల్ గాంధీ, ప్రధాని మోదీని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లపై తీవ్ర విమర్శలు చేశారు. సీబీఎస్ ఈ వివాదంపై పీఎం మోదీ మౌనం వహించడం, విద్యాశాఖమంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే, ఆయనకు కేవలం తన ప్రభుత్వ మనుగడపైనే శ్రద్ధ ఉందని, లక్షలాది మంది విద్యార్థులు భవిష్యత్తుపై లేదని రాహుల్ విమర్శించారు. అంతేకాదు నీట్ పేపర్ లీక్ పై ఆందోళన చేపట్టిన విద్యార్థులతో, తాను జరిపిన సంభాషణకు సంబంధించిన ఒక వీడియోను కూడా రాహుల్ ఎక్స్ లో పోస్టు చేశారు.

దేశానికి ఒక చదువుకున్న ప్రధానమంత్రి కావాలి: కేజ్రీవాల్

మరోవైపు నీట్ పేపర్ లీక్ కావడంపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్ ) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ శనివారం కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. దేశ విద్యావ్యవస్థ మాఫియా గుప్పిట్లోకి వెళ్లిపోయిందని ఆరోపించారు. నీట్ పరీక్ష పత్రాలను పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లేందుకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సహాయం తీసుకోనున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. నీట్ పేపర్ లీక్ కు కారణాలు తెలుసుకునే ఉద్దేశం కేంద్రానికి లేదని, దానికి బదులుగా ఇలాంటి వింతైన పనులకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ఎక్స్ వేదికగా హిందీలో ఓ పోస్టు పెట్టిన కేజ్రీవాల్, మోదీ సర్కార్ పై సెటైర్లు వేశారు. "నీట్ పరీక్ష పేపర్ లీక్ కాకుండా అడ్డుకోవడానికి ఎయిర్ ఫోర్స్ ను ఉపయోగిస్తారట. దీని వల్ల పేపర్ లీక్ లు ఆగిపోతాయా? మన ప్రభుత్వం చదువుకోని వారిలా ఎలా మాట్లాడుతోంది? ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పరీక్షలు జరుగుతుంటాయి. ఎక్కడైనా ఇలాంటి వింత గురించి విన్నామా?

# గొడ్డలితో రాజకీయాలు చేస్తారా - ఇలాంటివాళ్లు ప్రజాస్వామ్యానికి పనికిరారు

## మొదటి పేజి తరువాయి



చంద్రబాబు వ్యాఖ్యానించారు. అంతకుముందు చంద్రబాబు ప్రాంతీయ కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. అబద్ధాలతో మైండ్ గేమ్ ఆడే గొడ్డలి పార్టీ పట్ల పూర్తి అప్రమత్తంగా ఉంటూ, వారి కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలని దిశానిర్దేశం చేశారు. ప్రాంతీయ కోఆర్డినేటర్లు తమ తమ నియోజకవర్గాల పరిధిలోని క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జగన్ కుటిల రాజకీయాలను క్షేత్రస్థాయిలో ఎక్కడికక్కడ ఎండగట్టాలని చంద్రబాబు స్పష్టంచేశారు. ఆ వ్యాఖ్యలు సరికాదు : ఏపీతో పాటు ఈసారి తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మహానాడు బాగా జరిగిందని నేతలు, చంద్రబాబుకు వివరించారు. మహానాడు కార్యక్రమంలో తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు బక్కని నర్సింహులు చేసిన వ్యాఖ్యలు సరికాదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎంతో చరిత్ర, నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని చంద్రబాబు హితవు పలికారు. 'తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగుజాతి ఒక్కటే. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదు. తెలుగుదేశం పార్టీ పుట్టిందే తెలంగాణ గడ్డపై అని, తెలంగాణలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉంది. టీడీపీ ఆవిర్భావం తరువాత తెలంగాణలో సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు పడ్డాయి. తెలంగాణలో ఉత్సాహంగా మహానాడు నిర్వహించడంపై పార్టీ శ్రేణులకు అభినందనలు. మహానాడులో ఆమోదించిన 33 శాతం మహిళా రిజర్వేషన్ల అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి' అని చంద్రబాబు నేతలకు దిశానిర్దేశం చేశారు. 'పునర్విభజన, మహిళ బిల్లులను విడదీసి చూడాల్సిన అవసరం లేదు. ఈ రెండు బిల్లులు కలిపి వస్తేనే నారీమణులకు న్యాయం జరుగుతుంది. ఈ రెండు బిల్లులు దేశ రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొస్తాయి. తెలుగుదేశం ప్రకటించిన మహిళలకు 33 శాతం రిజర్వేషన్ దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడూ అన్ని పార్టీలు కూడా స్వాగతించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అతివలకు మొదటి నుంచి టీడీపీ అండగా ఉంది. నియోజకవర్గాల పునర్విభజనలో 2011 జనాభా లెక్కలైనా, తాజా జనాభా లెక్కలైనా దక్షిణాదికి నష్టం. అందుకనే ఉన్న స్థానాలను 50 శాతం పెంచితే న్యాయం జరుగుతుంది. దీనివలన ఎవరికి నష్టం ఉండదని' చంద్రబాబు స్పష్టంచేశారు. చంద్రబాబును కలిసిన ఆశావాహులు: త్వరలో నాలుగు రాజ్యసభ స్థానాలకు నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ క్రమంలో రేస్‌లో ఉన్న ఆశావాహులు చంద్రబాబును కలిసి తమకు అవకాశం పరిశీలించాలని కోరారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలోనూ, సచివాలయంలోనూ, పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇలా ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ చంద్రబాబు, లోకేశ్ ను కలిసి రాజ్యసభలో తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఇలా గత రెండు రోజుల్లో వర్ల రామయ్య, కంభంపాటి రామ్మోహన్ రావు, రెడప్పగారి శ్రీనివాసరెడ్డి, టీడీ జనార్ధన్, చింతకాయల విజయ్, తిప్పేస్వామి తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# జిందాల్ 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్‌ను సందర్శించిన పవన్ కల్యాణ్.. అధికారులకు కీలక ఆదేశాలు!

## మొదటి పేజి తరువాయి

ప్లాంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులు, ప్లాంట్ నిర్వాహకులకు ఉప ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిందాల్ పరిశ్రమ తరహాలోనే గోదావరి నదీ కాలుష్యాన్ని అరికట్టేందుకు ఈ సాంకేతికతను ఎలా అనుసంధానం చేయవచ్చో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో చెత్తను వేరు చేసి, దాన్ని విద్యుత్ తయారీకి ఉపయోగించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. రాష్ట్రంలో రోజూ ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను సద్వినియోగం చేసుకునేలా మరిన్ని 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్ల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఇందుకోసం దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా పేరొందిన 'ఇండోర్ మోడల్' తరహాలో చెత్తను పద్ధతిగా, పారదర్శకంగా వేరు చేసేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మరోవైపు.. ప్లాంట్ అధికారులు ఉప ముఖ్యమంత్రికి అంతర్జాతీయ, జాతీయ స్థాయి గణాంకాలను వివరించారు. సింగపూర్‌లో మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో 2.8 శాతం కేవలం ఇలాంటి చెత్త ప్లాంట్ల నుంచే లభిస్తోందని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ గ్రిడ్‌తో ఈ వ్యర్థ ఆధారిత విద్యుత్ ప్లాంట్ల అనుసంధానం చాలా అద్భుతంగా ఉందని అధికారులు ప్రశంసించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో



విద్యుత్ సరఫరా వృథా శాతం అత్యంత తక్కువగా ఉండటం విశేషమని డిప్యూటీ సీఎంకు ఈ సందర్భంగా ప్లాంట్ అధికారులు తెలియజేశారు.

# ఐఎండీ చల్లని కబురు-రుతుపవనాలు వచ్చేస్తున్నాయ్..!

## మొదటి పేజి తరువాయి



అమరావతి : మరోవైపు ఎల్ నినో ముప్పు తీవ్రంగా పొంచి ఉంది.

జూన్‌లో ఒక బలహీనమైన ద్రోణి ఏర్పడే అవకాశం ఉందని, ఇది రుతుపవన కాలమంతా వర్షపాత సరళిని ప్రభావితం చేయగలదని ఐఎండీ చెబుతోంది. రుతుపవనాల రాకకు అవసరమైన పశ్చిమ గాలులు బలపడటాన్ని లక్షద్వీప్‌పై ఉన్న ఒక తుఫాను వలయం ప్రస్తుతం ప్రభావితం చేస్తోందని ఐఎండీ డైరెక్టర్ నీతా కె గోపాల్ తెలిపారు. అయితే, దీని అర్థం రుతుపవనాలు ఆలస్యం అయ్యాయని కాదని ఆమె అన్నారు. ఇది ఆలస్యమైన రుతుపవనాలని మనం ఇంకా చెప్పలేమని, సాధారణ సమయంలోనే వస్తుందని అంచనా అన్నారు. జూన్ 8 తర్వాత రుతుపవనాల రాక జరిగితేనే దానిని ఆలస్యం అయినట్లుగా పరిగణిస్తామన్నారు.

### ఏపీకి ఎల్ నినో ముప్పు తీవ్రమే ?

### నిపుణుల తాజా వార్నింగ్..!

వచ్చే నెల రోజుల్లో సాధారణ వర్షపాతం కురిసే అవకాశం ఉందని ఆమె తెలిపారు. బలహీనమైన పశ్చిమ గాలుల కారణంగా కేరళలోని దక్షిణ, మధ్య ప్రాంతాల్లో ప్రస్తుతం రుతుపవనాల వంటి వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని నీతా తెలిపారు. ఇవి రుతుపవనాల పురోగతికి సంబంధించిన ముందస్తు పరిస్థితులు అన్నారు. తుఫాను వ్యవస్థ కదిలిన తర్వాత తీరప్రాంతంలో బలమైన పశ్చిమ గాలులు వీస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రెండు వారాల్లో సాధారణ వర్షపాతం కురుస్తుందని అంచనా వేస్తున్నారు. కాలానుగుణ అంచనాల ప్రకారం, జూన్ నెలలో, మొత్తం నైరుతి రుతుపవన కాలంలో కేరళలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుందని ఐఎండి అంచనా వేస్తోంది. మరోవైపు జూన్ 3వ తేదీన కేరళలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయని, జూన్ 8నాటికీ ఆంధ్రప్రదేశ్ రాయలసీమ ప్రాంతంలోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని దివిసీమ వెదర్ మ్యాన్ లంకేష్ వెల్లడించారు. జూన్ 13వ తేదీ నాటికి ఆంధ్రప్రదేశ్ & తెలంగాణలోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని తెలిపారు.

# కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్- జూన్ 3న ప్రమాణస్వీకారం

## మొదటి పేజి తరువాయి

ట్రాఫిక్ రద్దీ తలెత్తకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు ఎవరు కూడా లోక్‌భవన్‌కు రావద్దన్నారు. పార్టీ నిర్ణయానికి అందరూ సహకరించాలని చంద్రశేఖర్ కోరారు.

### గవర్నర్ తో డీకే భేటీ

కాగా, డీకే శివకుమార్ ఈ రోజు ఉదయం లోక్‌భవన్‌లో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్‌తో భేటీ అయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపైనే వీరిద్దరి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఎందుకంటే, గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ ఆదివారం ధర్మస్థలలో జరిగే ఉపరాష్ట్రపతి పర్యటనకు హాజరుకావాల్సి ఉంది. ఇందుకోసం ఆయన ఈ రోజే బెంగళూరు వెళ్తున్నారు. గవర్నర్ అందుబాటులో ఉండరనే ఉద్దేశంతోనే, సీఎల్పీ సమావేశానికి ముందే డీకే ఆయనతో భేటీ అయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

### మంత్రివర్గంలో సిద్ధరామయ్య కొడుకు?

శివకుమార్ సీఎం అయ్యాక, కొత్త మంత్రి వర్గంలో సిద్ధరామయ్య కుమారుడికి చోటు దక్కే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఎందకంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన అనంతరం ఢిల్లీ వెళ్లిన



సిద్ధరామయ్య, కొత్త క్యాబినెట్‌లో తన తరపున మంత్రుల జాబితాను పార్టీ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ పరిశీలన కోసం అందించారు. అందులోనూ తన కుమారుడు, ఎమ్మెల్సీ డాక్టర్ యతీంద్రకు ఉపముఖ్యమంత్రి పదవితోపాటు, కీలక శాఖలు కేటాయించాలని ప్రత్యేకంగా కోరినట్లు తెలుస్తోంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, సిద్ధరామయ్య ప్రభుత్వంలోని మంత్రుల్లో దాదాపు సగం మందికి కొత్త మంత్రివర్గంలో చోటు దక్కకపోవచ్చని సమాచారం. సీఎం మార్పు వల్ల నో యూజ్ కర్ణాటక కాంగ్రెస్ సర్కార్ పై బీజేపీ ఎంపీ, మాజీ సీఎం బసవరాజ్ బొమ్మై శనివారం విమర్శల వర్షం కురిపించారు. కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేయడం వల్ల సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. అసలు రాష్ట్రంలో అర్థవంతమైన మార్పు వచ్చే అవకాశమే లేదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కర్ణాటక భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపించారు. సరైన పాలన లేకపోవడం, అభివృద్ధి శూన్యం కావడం వల్ల ప్రజల్లో, ముఖ్యంగా ఓబీసీ సామాజిక వర్గంలో తీవ్ర నిరాశ నెలకొందన్నారు. వారి అసంతృప్తి భవిష్యత్ ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తుందని జోస్యం చెప్పారు. "ప్రస్తుతం రాష్ట్రం భారీ రుణాల భారంతో కొట్టుమిట్టాడుతోంది. సుపరిపాలన, అభివృద్ధి లేక ప్రజల్లో నైరాశ్యం అలముకుంది. ప్రజలు, ప్రత్యేకించి ఓబీసీ వర్గం నిరంతరం నిరాశకు గురవుతున్నారు. అది ప్రభావం వచ్చే ఎన్నికల్లో కనిపిస్తుంది" అని బొమ్మై హెచ్చరించారు. సిద్ధరామయ్య మే 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత, కర్ణాటక కాంగ్రెస్‌లో నాయకత్వ మార్పు, సంస్థాగత పునర్వ్యవస్థీకరణ జరుగుతున్న తరుణంలో బొమ్మై ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా, సిద్ధరామయ్య రాజీనామాను గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ ఆమోదించడంతో పాటు మంత్రిమండలిని కూడా రద్దు చేశారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తయ్యే వరకు సిద్ధరామయ్యను ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరారు. కాగా ఈ రోజు సాయంత్రం జరగనున్న సీఎల్పీ సమావేశంలో డీకే శివకుమార్ ను లాంఛనగా ముఖ్యమంత్రిగా ఎన్నుకునే అవకాశం కనిపిస్తోంది. ఇది కాస్త సజావుగా సాగితే, ఆ తర్వాత రాజ్యసభ నామినేషన్లు, ఎమ్మెల్సీ పదవులతో సహా కీలక నియామకాలను ఖరారు చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది.

# రాజస్థాన్ లో ఇసుక తుపాన్ బీభత్సం- పట్టపగలే చిమ్మచీకట్లు!

## మొదటి పేజి తరువాయి

రాజస్థాన్‌లోని చురు, బికనేర్ ప్రాంతాల్లో వాతావరణం అకస్మాత్తుగా మారిపోయింది. ఆకాశాన్ని భారీ ధూళి మేఘాలు కమ్మేయడంతో పట్టపగలే రాత్రిని తలపించింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో భయంకరమైన ఇసుక తుపాను విరుచుకుపడింది. సుడిగాలిలా చెలరేగిన భారీ ధూళి మేఘాలు ఆకాశాన్ని పూర్తిగా కప్పేశాయి. విపరీతమైన వేగంతో గాలులు వీయడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్లపై కొద్ది మీటర్ల దూరం కూడా కనిపించని పరిస్థితి నెలకొనడంతో వాహనాలు హెడ్‌లైట్ల సాయంతో మెల్లగా కదిలాయి. భారీ వర్షం ఇసుక తుపానుకు స్థానిక మార్కెట్లలో గందరగోళం నెలకొంది. బలమైన గాలులు, ఇసుక తుపాన్ నుంచి రక్షించుకునేందుకు ప్రజలు సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. ఈ భీకర గాలులకు పలు ప్రాంతాల్లో చెట్లు, కరెంటు స్తంభాలు దెబ్బతిన్నాయి. ఇసుక తుపాను అనంతరం కొన్నిచోట్ల భారీ వడగళ్ల వర్షం కురిసింది. దట్టమైన ఇసుక తుఫాను, భారీ వర్షం కారణంగా స్థానికుల రోజువారీ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సర్దార్‌షహర్ ప్రాంతంలో ధూళి మేఘాల తీవ్రత ఎక్కువగా కనిపించింది. ఆకాశాన్ని ఇసుక మేఘాలు పూర్తిగా కమ్మేయడంతో, పట్టపగలే దట్టమైన చీకట్లు అలుముకున్న దృశ్యాలు చూపరులను భయాందోళనలకు గురిచేశాయి.

### మరో 4-5 రోజులపాటు ఇదే పరిస్థితి

వెస్ట్రన్ డిస్టబెన్స్ వల్ల రాజస్థాన్ లో మరో 4,5 రోజులపాటు ఇదే విధంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అదే సమయంలో ఇసుక తుపానులు కూడా కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు వద్దని శనివారం సూచించింది. వాస్తవానికి గడచిన 24 గంటల్లో రాజస్థాన్ లోని పలు ప్రాంతాల్లో బలమైన ఈదురు గాలులతో కూడిన



తుపానులు, వర్షాలు సంభవించాయి. కాగా ధోల్ పుర్ జిల్లాలోని బారి ప్రాంతంలో అత్యధికంగా 58 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. జైపుర్ లోని వాతావరణ కేంద్రం సమాచారం ప్రకారం, బికనీర్ , జైపుర్ , అజ్మీర్ , భరత్ పుర్ , కోట, జోధ్ పుర్ , ఉదయ్ పుర్ డివిజన్లలోని పలు ప్రాంతాల్లో ఈ రోజు గంటకు 60 నుంచి 70 కి.మీ వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. మరికొన్ని చోట్ల ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తర వర్షాలు పడే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఇంకొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వానలతోపాటు పిడుగులు పడే అవకాశముందని హెచ్చరించింది. రాష్ట్రంలో ఇలాంటి వాతావరణ పరిస్థితులు మరో నాలుగైదు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని, కనుక ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కాగా, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా, చాలా ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, ఇది తీవ్ర వేడిమి, వడగాల్పుల నుంచి ప్రజలకు కాస్త ఉపశమనం కలిగించే అవకాశం ఉందని వాతావరణ శాఖాధికారులు తెలిపారు.

### ఇంతకీ వెస్ట్రన్ డిస్టర్బెన్స్ అంటే ఏమిటి?

వెస్ట్రన్ డిస్టర్బెన్స్ అనేది మధ్యధరా సముద్ర ప్రాంతంలో ఏర్పడి, భూమికి అత్యంత ఎత్తులో వీచే జెట్ స్ట్రీమ్స్ అనే బలమైన పశ్చిమ గాలుల ద్వారా భారత ఉపఖండం వైపు కొట్టుకువచ్చే ఒక అల్పపీడన వ్యవస్థ. పశ్చిమ దిశ నుంచి ప్రయాణిస్తూ కాస్పియన్, అట్లాంటిక్ మహాసముద్రాల నుంచి తేమను గ్రహించే ఈ తుపాను వ్యవస్థ, హిమాలయ పర్వతాలను ఢీకొన్నప్పుడు జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ వంటి ఉత్తర పర్వత ప్రాంతాలలో భారీ హిమపాతాన్ని, అలాగే పంజాబ్, హరియాణా, రాజస్థాన్, ఢిల్లీ వంటి మైదాన ప్రాంతాలలో అకాల వర్షాలు, ఈదురు గాలులు, ఇసుక తుపానులను తీసుకువస్తుంది. శీతాకాలంలో కురిసే ఈ వర్షాలు భారతదేశంలో రబీ పంటలకు (ముఖ్యంగా గోధుమలకు) ఎంతో మేలు చేకూరుస్తాయి. కానీ ఎండాకాలంలో దీని వల్ల తీవ్రమైన దుమ్ము తుపానులు, వడగళ్ల వానలు పడతాయి. దీని చాలా వరకు ఆస్తి నష్టాన్ని, కొన్నిసార్లు ప్రాణనష్టానికి కారణమవుతుంటాయి.

# కాప్రా రెడ్డి కాలనీకి 42 లక్షల యు జి డి వరం.

### కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి బాట పట్టింది: నాగశేషు

మేడ్చల్, మే 30 ( వార్త నిర్భయం )

కాప్రా డివిజన్ రెడ్డి కాలనీలో దశాబ్దాల సమస్యగా ఉన్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థకు చరమగీతం పలికారు. 42 లక్షల రూపాయల వ్యయంతో యు జి డి పైప్‌లైన్ పనులు ప్రారంభమయ్యాయి. పనులను కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ పరిశీలించారు. రెడ్డి కాలనీ ప్రధాన సమస్య జి డి అని కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, డివిజన్ అధ్యక్షులు నాగశేషు దృష్టికి తీసుకొచ్చారని నాగశేషు తెలిపారు. వెంటనే ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి 42 లక్షల నిధులు మంజూరు చేయించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే కాప్రా డివిజన్ అభివృద్ధి బాట పట్టిందని స్పష్టం చేశారు ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ ఖ+ణతో పాటు కాప్రాచెరువు అభివృద్ధికి 35 కోట్లు, ఫుట్‌బాల్ స్టేడియాలకు 13 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. ఎల్లారెడ్డిగూడ–కాప్రా ప్రధాన రహదారి వెంబడి బాక్స్ డ్రైన్ వంటి భారీ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. డివిజన్ అభివృద్ధికి మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి అహర్నిశలు కృషి చేస్తున్నారని, పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని పేర్కొన్నారు. రెడ్డి కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సమస్య పరిష్కారమవుతుండడంపై హర్షం వ్యక్తం



చేసి మందుముల పరమేశ్వర్ రెడ్డి, స్వర్ణరాజ్ శివమణిలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మరుళి, మల్లారెడ్డి, నరేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, తోటకూర శ్రీకాంత్, కొబ్బనూరి నాగరాజు, జగదీష్ గౌడ్, రియాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# కౌలు రైతుల రక్షణకు నూతన చట్టం వెంటనే తీసుకురావాలి!

### తక్షణమే గుర్తింపు కార్డులు జారీ చేసి అన్ని పథకాలు వర్తింపజేయాలి!
### రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన
### నవ్యంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు తోట జీవన్న,



పార్వతీపురం మే 30 (వార్త నిర్భయం) ఎన్నికల వాగ్దానం మేరకు కౌలు రైతులకు తక్షణమే గుర్తింపు కార్డులు జారీ చేయాలని, వాటి ఆధారంగానే వ్యవసాయ, ఉద్యాన, బ్యాంకు, మార్కెట్ తదితర పథకాలన్నీ వారికి వర్తింపజేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నవ్యంధ్రప్రదేశ్ రైతు- కూలీ సంఘం రాష్ట్ర తోట జీవన్న డిమాండ్ చేశారు.పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,, కౌలు రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.సమావేశంలో ప్రస్తావించిన ప్రధాన డిమాండ్లు, అంశాలు:నూతన కౌలు చట్టం తేవాలి: 2019లో తెచ్చిన కౌలు రైతుల గుర్తింపు చట్టం (సిసిఆర్సి)లో అనేక లోపాలున్నాయని, వాటిని సవరించి నూతన చట్టం తీసుకొస్తామని వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని జీవన్న మండిపడ్డారు. చట్ట సవరణ జరగకపోవడం వల్ల కౌలు రైతులు ఏటా పంట రుణాలు పొందలేక, వడ్డీ వ్యాపారులపై ఆధారపడి వేలాది రూపాయలు వడ్డీలు కడుతూ చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేయకపోవడం అత్యంత బాధాకరమని వెంటనే ఈ పథకాన్ని కౌలురైతులకు కూడా వర్తింపజేయాలని కోరారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్.బి.ఐ.) నిబంధనల ప్రకారం కేవలం పంట హామీపైనే రూ. 2 లక్షల వరకు రుణాలు ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలున్నా, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం కౌలు రైతుల పట్ల వారికున్న చిత్తశుద్ధిలేమికి నిదర్శనమన్నారు రాష్ట్రంలో మొక్కజొన్న సాగు చేస్తున్న వారిలో 90 శాతం కౌలు రైతులే ఉన్నారని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానం మేరకు, మద్దతు ధరకు తక్కువకు అమ్ముకుని నష్టపోయిన కౌలు రైతులకు ఎకరానికి రూ. 21,000 (మార్కెట్ వ్యత్యాస ధర) చొప్పున నేరుగా కౌలురైతుల ఖాతాల్లో జమ చేయాల విజ్ఞప్తి చేశారు.?గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలురైతులను గుర్తించి, గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. భూ యజమాని తీసుకున్న రుణంతో సంబంధం లేకుండా, కేవలం పంట హామీపైనే కౌలు రైతులకు రుణాలు అందే విధంగా చర్యలు గైకొనాలన్నారు.?దేవాలయ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులకు సైతం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పేద రైతులకే దేవాలయ భూములు సాగుచేసుకునే అవకాశం కల్పించాల కోరారు. కౌలు రైతులకు అన్ని రకాల పంటల విత్తనాలను 90 శాతం సబ్సిడీతో అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ లు సాధన కోసం సంఘం ఆధ్వర్యంలో జరుగు కార్యక్రమాల్లో రైతులు, కౌలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. వ్యవసాయ సంక్షోభం కారణంగా కౌలురైతుల లో జరుగుతున్న ఆత్మహత్యలను నివారించాలని,భాదిత కుటుంబాలకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# నూతన బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గోకవరం మే 30 (వార్త.నిర్భయం)

గోకవరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ పర్యవేక్షించారు. రోడ్డు విస్తరణలో వ్యాపార దుకాణాలు పాక్షికంగా నష్టపోవడం వలన దుకాణదారులు ఎమ్మెల్యే కు తమ గోడును మొర పెట్టుకోవడం జరిగింది. నష్టపోతున్న దుకాణదారులను ఆదుకోవాలని రాజమహేంద్రవరం ఆర్డిఓ ఆర్ శివ రాముడు ను కోరిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ వారు గత వైసిపి ప్రభుత్వంలో అప్రూవల్ చేసిన డిపిఆర్ కొనసాగిస్తున్నారని, బ్రిడ్జి మార్పునకు ఢిల్లీ వెళ్లి నేషనల్ హైవే అథారిటీ వారిని కోరడం జరిగిందని అయితే డిపిఆర్ మార్పు జరిగితే టెండర్ రద్దు అవుతుందని, మరల కొత్త డి పి ఆర్ కు ఎక్కువ సమయం పడుతుందని వారు తెలపడం వలన ట్రాఫిక్ తీవ్ర సమస్యగా మారిందని , తప్పని పరిస్థితుల్లో వల్ల బ్రిడ్జి పనులను ప్రారంభించవలసిన పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే తెలిపారు. దీనిపై ఇప్పుడు గత వైసిపి నాయకులు రూపొందించిన డిపిఆర్ పై విమర్శలు చేయదలుచుకోలేదని , కేవలం ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసమే ఆలోచిస్తున్నామన్నారు. అదేవిధంగా బ్రిడ్జి విస్తరణలో దగ్గరలో ఉన్న చర్చి కాంపౌండ్ వాల్ నష్టపోవడం వల్ల చర్చి కాంపౌండ్ వాల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, సొసైటీ మాజీ



చైర్మన్ దాసరి తమ్మనదొర, మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ ,రాజమండ్రి జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు బత్తుల సత్తిబాబు, దాసరి సీతారామకృష్ణ, మండిగ గంగాధర్ , గళ్ళ రాము, ఆచంట రాజు, పోసిన ప్రసాదు, ఎస్ బాబు, గన్రెడ్డి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# పెంచింది చారెడు, ప్రచారం మాత్రం బారెడు..!

### కార్మికుల జీతాల్లో కోత .
### కార్మికుల జీవితాలతో కాంగ్రెస్ చెలగాటం.
### టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు కె సూర్యం

అమరచింత, మే 30, (వార్త నిర్భయం) 11 లక్షల కార్మికుల వేతనాలు పెంచుతున్నామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనపై టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు కె సూర్యం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరచింత మార్క్స్ భవన్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో "పెంచింది చారెడు, ప్రచారం మాత్రం బారెడు" అంటూ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ముఖ్యమంత్రి ప్రకటించిన వేతనాల్లో సమగ్రత లేదు, స్పష్టత లేదని సూర్యం మండిపడ్డారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్లు ఉండగా, 2021లో 5 జీవోలకు 18,000 బేసిక్ వేతనం ఫైనల్ చేసినా, ఆ నిర్ణయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆరోపించారు. బేసిక్ వేతనం పెంచకుండా, వి డి ఏ లేకుండా ఏకమొత్తం జీతాల ప్రకటన అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు.ప్రస్తుతం +.ా 11 ప్రకారం కాంట్రాక్ట్ హైలీ స్కిల్డ్ కార్మికుడికి 23,683 రూపాయలు వస్తుండగా, ప్రభుత్వం కొత్తగా 20,000గా ప్రకటించడం వల్ల 3,683 రూపాయలు కోత పడుతుందని సూర్యం లెక్కలు చూపారు. "కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్టు" కార్మికుడు ఆల్రెడీ తీసుకుంటున్న జీతమే తగ్గే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో అవుట్‌సోర్స్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇప్పటికే ప్రకటించిన వేతనాల కంటే ఎక్కువ వస్తుండగా, కొత్త +.ా అమలైతే నష్టపోతారని హెచ్చరించారు. కార్మిక సంఘాలు సుదీర్ఘంగా డిమాండ్ చేస్తున్న 26,000 బేసిక్ వేతనం




అమలు చేయాలి. ధరలు 200% పెరిగిన నేపథ్యంలో ఆక్రాయిడ్ సూత్రం ఆధారంగా వేతన సవరణ చేయాలి. 2021లో 18,000 బేసిక్ నిర్ణయించిన 5 జీవోలను ఆధారంగా తీసుకుని, మిగతా 68 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్లకు వర్తింపజేయాలి. వీడిఏ అమలు అవుతుందా లేదా అనే స్పష్టత ఇవ్వాలి. రంగ సంస్థల్లో కాంట్రాక్ట్, అవుట్‌సోర్స్ ఉద్యోగుల వేతన పెంపు +.ా. 60ని వెంటనే ప్రకటించాలి.మూడు జోన్ల వారీగా వేతనాల ప్రకటన శాస్త్రీయం కాదు.ధరలు ఆకాశాన్ని అంటుతున్నా వేతనాలు పెరగడం లేదని, ఈ అయోమయ ప్రకటనతో కార్మిక వర్గం మరింత సంక్షోభంలోకి నెట్టుతుందన్నారు ఈ కార్యక్రమంలో దేవదానం, అరుణ్ కుమార్, సి రాజు, కోళ్ళ వెంకటన్న, కొండన్న, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# తంటికొండలో అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గోకవరం మే 30 (వార్త నిర్భయం)


గోకవరం మండలం తంటికొండ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి తాటేకు పాకలు అగ్రికి ఆహుతి అయినవి.కొత్తగా 3 నెలలు కింద నిర్మించిన ఆకుల సత్తిబాబు టిఫెన్ హోటల్, జొన్నల రాజా కిరాణా షాప్ పూర్తిగా అగ్నికి బూడిదైనవి. శనివారం నాడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తంటికొండలో బాధితులను పరామర్శించారు. నష్టపోయిన వారికి సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. నష్టపోయిన వారికి ప్రభుత్వపరంగా సహాయం అందించాలని రెవెన్యూ అధికారులు



ఆదేశించారు. స్థానిక టిడిపి మండల నాయకులు దాసరి సీతారామకృష్ణ రెండు కుటుంబాలకు వేరువేరుగా రూ. 5 వేలు చొప్పున మొత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, గోకవరం మండల కన్వీనర్ పిల్ల చంటిబాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, క్లస్టర్ కో -ఇన్చార్జ్ బద్దిరెడ్డి బాబి, మలిరెడ్డి సిరి,బద్దిరెడ్డి రవి, గళ్ళ రాము, నాగం వెంకటపతి, జనసేన నాయకులు మిరియాల గాంధీ, టిడిపి మాజీ ఎంపీటీసీ గెడ్డం బాబు తదితరులు పాల్గొన్నారు.

# హంటర్ రోడ్‌లోని లోటస్ రెసిడెన్సీలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ మెరుపు దాడి





హనుమకొండ ప్రతినిధి మే 30 ( వార్త నిర్భయం )

గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న జూదానికి చెక్ పెట్టిన పోలీసులు.. 11 మంది అరెస్ట్ పట్టుబడ్డ జూదరుల నుంచి రూ.31,440 నగదు, 11 సెల్‌ఫోన్లు, 5 వాహనాల స్వాధీనంపక్కా సమాచారంతో వల పన్ని నిందితులను పట్టుకున్న ఏసీపీ మధుసూదన్ బృందంతదుపరి విచారణ నిమిత్తం జూదరులను సుబేదారి పోలీసులకు అప్పగించిన టాస్క్ ఫోర్స్ సిబ్బంది

## ఘనంగా సీఎండీ లే అవుట్ లో "కంబాల" మనవడు షన్విక్ పుట్టినరోజు వేడుకలు




గోకవరం మే 30 (వార్త నిర్భయం)

విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతుల ముద్దుల చిన్న మనవడుచిట్టేల షన్విక్ కృష్ణ పుట్టినరోజు వేడుకలు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ వద్ద రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది, బందుమిత్రులు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.కేక్ కటింగ్ నిర్వహించి, ఒకరికొకరు తినిపించుకున్నారు. స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అమెరికాలో ఉన్న చిన్నారి షన్విక్ కృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ




గోకవరం మే 30 (వార్త నిర్భయం )

విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోకవరం మండలం తంటికొండ గ్రామంలోని ఉపాధి కూలీలకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది శనివారం ఉచితంగా మజ్జిగను పంపిణీ చేసారు. ప్రస్తుత ఎండలు విపరీతంగా మండుతున్న తరుణంలో ఉపాధి కూలీలకు దాహార్తి తీర్చడానికి కంబాల శ్రీనివాసరావు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయన అదుబాటులో లేక పోవడంతో ఆయన తరుపున రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మజ్జిగను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా రామసేన సభ్యులు మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు అమెరికాలో ఉన్నపటికీ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఏ నాయకుడు కూడా చేయని విధంగా మూడు నియోజకవర్గాల్లో సొంత నిధులతో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నెల్లి శ్రీను, శేషగిరి, సూర్య ప్రకాష్, వీరబాబు, సాయి, అభి తదితరులు పాల్గొన్నారు..

## మీకు తెలియకుండానే మీ క్రెడిట్ స్కోర్ పడిపోతోందా? అసలు కారణాలు ఇవే..!

జతీవసఊ ూఎశీతీవ: బ్యాంకులు ఒక వ్యక్తి ఆదాయం, క్రెడిట్, ఖర్చులను లెక్కించి ప్రతి వ్యక్తికి ఒక క్రెడిట్ పరిమితిని నిర్ణయిస్తాయి. ఈ పరిమితిని మించితే అది క్రెడిట్ స్కోర్‌పై నేరుగా ప్రభావం చూపుతుంది. అంటే, క్రెడిట్ స్కోర్ తగ్గడం ప్రారంభమవుతుంది. అలాగే..: ప్రజల అవసరాలను తీర్చడానికి బ్యాంకులు గృహ రుణాలు, వాహన రుణాలు, వ్యక్తిగత రుణాలు మొదలైనవి అందిస్తాయి. చాలా కుటుంబాలు ఈ రుణాలు తీసుకుని తమ అవసరాలను తీర్చుకుంటున్నాయి. మనం రుణం తీసుకోవడానికి బ్యాంకులకు వెళ్ళినప్పుడు, వారు మనల్ని అడిగే మొదటి ప్రశ్నలలో ఒకటి మన క్రెడిట్ స్కోర్.బ్యాంకుల నుండి రుణం పొందడంలో ఈ క్రెడిట్ స్కోర్ చాలా ముఖ్యమైన అంశం. అంటే ఒక వ్యక్తి తన గత రుణాలను ఎలా తిరిగి చెల్లించాడో తెలియజేసే సూచికగా ఈ క్రెడిట్ స్కోర్‌ను చూస్తారు. క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉంటే అతను తన గత రుణాలను సరిగ్గా తిరిగి చెల్లించలేదని అర్థం. అది ఎక్కువగా ఉంటే అతను వాటిని సరిగ్గా తిరిగి చెల్లించాడని అర్థం.అటువంటి పరిస్థితిలో మీకు తెలియకుండానే మీ క్రెడిట్ స్కోర్ తగ్గిపోతే ఏం జరుగుతుంది? అటువంటి పరిస్థితిలోనే మీరు మీ క్రెడిట్ స్కోర్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ప్రస్తుత కాలంలో చాలా మంది తమ ఆర్థిక అవసరాల కోసం క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తున్నారు.పెద్ద నోట్ల రద్దు తర్వాత 10 ఏళ్లకు ఆర్బీఐ కీలక మార్పుకు సన్నాహాలుఇది కూడా చదవండి: ×అఎఋఅ ఞఅశ్రీఋఎం: స్లీపర్ టికెట్‌తో ఏసీ కోచ్‌లో ప్రయాణం.. ఈ ప్రత్యేక రైల్వే సౌకర్యం గురించి మీకు తెలుసా?క్రెడిట్ కార్డుల విషయానికి వస్తే మీరు మీ బిల్లులను సమయానికి చెల్లించాలి. ఒక్క రోజు ఆలస్యం అయినా మీ క్రెడిట్ స్కోరుపై ప్రభావం చూపుతుంది. అంటే మీ క్రెడిట్ కార్డు బిల్లును ఆలస్యంగా చెల్లించడం వల్ల మీ క్రెడిట్ స్కోరు తగ్గవచ్చు. మీకు రెండు క్రెడిట్ కార్డులు ఉంటే ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది.బ్యాంకులు ఒక వ్యక్తి ఆదాయం, క్రెడిట్, ఖర్చులను లెక్కించి ప్రతి వ్యక్తికి ఒక క్రెడిట్ పరిమితిని నిర్ణయిస్తాయి. ఈ పరిమితిని మించితే అది క్రెడిట్ స్కోర్‌పై నేరుగా ప్రభావం చూపుతుంది. అంటే, క్రెడిట్ స్కోర్ తగ్గడం ప్రారంభమవుతుంది.



# మా నాన్న.. ప్రణబ్ ముఖర్జీ

శర్మిష్ఠ ముఖర్జీ.. భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కూతురు. గతంలో ఢిల్లీ కాంగ్రెస్ నాయకురాలు కూడా. తన తండ్రి అనుభవాల ఆధారంగా ఆమె రాసిన 'ప్రణబ్, మై ఫాదర్' వివాదాస్పదమైంది. ఈ పుస్తకానికి తన మరణానంతరమే ఓ రూపం ఇవ్వాలని ప్రణబ్ షరతు పెట్టారట. ఆ కోరిక ప్రకారమే.. రెండేండ్లపాటు శ్రమించి ప్రతి వాక్యంలో తండ్రి హృదయాన్ని ఆవిష్కరించారు శర్మిష్ఠ. గ్రామీణ పశ్చిమ బెంగాల్‌లో జన్మించిన ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతి భవన్ వరకు సాగించిన ప్రస్థానాన్ని ఈ పుస్తకంలో వివరించారు. తన తండ్రి రాజకీయ జీవితంలో ఇందిరాగాంధీతో పనిచేయడం ఒక బంగారు అధ్యాయం అంటారామె. ఇందులో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు, ప్రణబ్ ముఖర్జీ స్నేహం గురించి కూడా ప్రస్తావించారు.పీవీ మరణానంతరం ఆయన పార్థివదేహాన్ని ఢిల్లీలో కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలోకి అనుమతించకపోవడం తన తండ్రిని ఎంతో బాధపెట్టిందని తెలిపారు. "రాహుల్ గాంధీ తన ఘనమైన వారసత్వానికి గర్విస్తాడు కానీ, అతనిలో నెహ్రూ, ఇందిర, రాజీవ్‌లో ఉండే సూక్ష్మబుద్ధి , రాజకీయ చతురత లోపించాయి" అని ప్రణబ్ వ్యాఖ్యానించారని ఈ పుస్తకంలో పేర్కొనడం కలకలం రేపింది. కాంగ్రెస్ బలోపేతం కావాలంటే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం తప్పనిసరి అనేది ప్రణబ్ ఆకాంక్ష అంటారామె. ఈ పుస్తకంలోని అంశాలు వివాదాస్పదం అయితే కావచ్చు కానీ, ప్రణబ్ కూతురిగా శర్మిష్ఠ చిత్తశుద్ధిని, రాతలోని నిజాయతీని శంకించలేం.

# ఆకట్టుకోనున్న యాపిల్ వాచ్ స్పెషల్ ఎడిషన్



న్యూఢిల్లీ : యాపిల్ వాచ్‌లో కీలక మార్పులతో యూజర్లను ఆకట్టుకునేందుకు కంపెనీ కసరత్తు సాగిస్తోంది. 2024లో రానున్న యాపిల్ వాచ్‌లో స్నన్నింగ్ డిజైన్‌తో పాటు బీపీ మానిటరింగ్, స్లీప్ అప్నియా ట్రాకర్ వంటి రెండు కీలక హెల్త్ ఫీచర్లను ప్రవేశపెట్టనుందని బ్లూమ్‌బర్గ్‌కు చెందిన మార్క్ గుర్మన్ అంచనా వేశారు. తన న్యూస్‌లెటర్ ద్వారా రాబోయే టెక్ ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం షేర్ చేసే గుర్మన్ తాజాగా యాపిల్ వాచ్ స్పెషల్ వెర్షన్‌కు సంబంధించిన వివరాలు ప్రస్తావించారు. వాచ్ యానివర్సరీ సందర్భంగా యాపిల్ న్యూ వెర్షన్‌ను తీసుకువస్తోంది. మరింత స్టైల్‌గా కనిపించేలా స్పెషల్ ఎడిషన్‌ను యాపిల్ తన కస్టమర్ల ముందుకు తీసుకువస్తుందని గుర్మన్ వెల్లడించారు. ఈ వాచ్ ప్రస్తతమున్న వాచ్‌ల కంటే విభిన్నంగా కనిపిస్తుందని కస్టమర్లు ఈ క్రేజీ డివైజ్ కోసం ఆసక్తిగా వేచిచూస్తున్నారు. బీపీ రీడింగ్ చూపడంతో పాటు రక్తపోటుకు సంబంధించి సమస్యాత్మకంగా మారే మార్పులపై ఈ వాచ్ అలర్ట్ చేస్తుందని చెబుతున్నారు. ఇక నిద్రలో కొన్ని క్షణాల పాటు శ్వాస ఆగిపోయే పరిస్థితిని పసిగట్టి హెచ్చరించే ఫీచర్ యాపిల్ వాచ్ స్పెషల్ ఎడిషన్‌లో జోడించడంతో ఇది ప్రజలకు ఉపయోగకరమైన హెల్త్ పీచర్‌గా ఉపకరిస్తుందని చెబుతున్నారు.



# చలికాలంలో జుట్టు ఎక్కువగా రాలిపోతుందా?

మన ఒంటి మీద ఉన్నట్టే తలమీదా చర్మమే ఉంటుంది. సాధారణంగా చలికాలం చర్మం పగులుతుంది. తల చర్మం కూడా పొడిబారుతుంది. క్రమంగా పగిలి పెచ్చులుగా మారుతుంది. శీతకాలం చుండ్రు రావడమంటే ఇదే. ఆ పెచ్చులు చర్మం మీది తైల గ్రంథుల్ని మూసేస్తాయి. దీంతో, జుట్టు రాలుతుంది. తలకు తరచూ నూనె పెట్టడం వల్ల ఈ సమస్యను కొంతమేర నివారించవచ్చు. ఇక, శరీరం లోపలి నుంచి కూడా నూనెలను అందించేందుకు ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ చాలా ముఖ్యం. వాల్‌నట్స్, అవిసె, గుమ్మడి గింజల్లాంటి వాటితోపాటు సాల్మన్ ఫిష్‌లో ఇందుకు పనికొచ్చే ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. పొరలుగా వస్తున్నదీ అంటే మృత చర్మం కిందే లెక్క. ఆ స్థానంలో కొత్త చర్మం ఏర్పడాలి. ఇందుకు ప్రొటీన్లు అవసరం. ఆ ప్రయత్నంలో కోడి మాంసం, చేపలు, పాలు, పాల ఉత్పత్తుల్లాంటి వాటితో పాటు దాల్ సూప్, పనీర్ సలాడ్ లాంటివి తీసుకోవచ్చు. విటమిన్-ఎ, ఫోలిక్ యాసిడ్, బి6, బయోటిన్ జుట్టు ఆరోగ్యానికి కీలకం. చర్మం మీది సెబాషియస్ గ్రంథి సీబమ్ అనే నూనెలాంటి పదార్థాన్ని తయారు చేస్తుంది. తద్వారా చర్మాన్ని తేమగా ఉంచుతుంది. దీని ఉత్పత్తిని పెంచేందుకు విటమిన్-ఎ ఎంతో సాయపడుతుంది. క్యారెట్, గుమ్మడి, పాలకూర, ఇతర ఆకుకూరలు, రంగుల కూరగాయల్లో ఇది ఉంటుంది. చర్మంలోని కొత్త కణాల పెరుగుదలకు ఫోలిక్ యాసిడ్ దోహదపడుతుంది. రకరకాల నట్స్, సోయా, ఆకుకూరల్లో ఈ ఫోలిక్ యాసిడ్ దొరుకుతుంది. చుండ్రును అరికట్టేందుకు విటమిన్- బి6 ఉపకరిస్తుంది. బియ్యం, గోధుమ, జొన్నలాంటి ధాన్యాలతో పాటు గుడ్డు పచ్చసొన, మటన్ లివర్‌లోనూ బి6 లభిస్తుంది. ఇక జుట్టు రాలడాన్ని అరికట్టడానికి బయోటిన్ సాయపడుతుంది. ఈ పదార్థం గుడ్డు, లివర్, సోయాలో ఉంటుంది. అవసరమైతే డాక్టర్‌ను సంప్రదించి బయోటిన్ సప్లిమెంట్లను వాడవచ్చు. కేశాలను సంరక్షించుకోవచ్చు.

# హ్యాపీ.. మానిక్యూర్!

క్రిస్మస్ సంబురాల్లో అలంకరణదే అగ్రస్థానం. తగ్గేదేలే అన్నట్టు ఉంటుంది అమ్మాయిల ముస్తాబు. అందులోనూ చేతిగోళ్ల సింగారింపులో రకరకాల థీమ్స్ వస్తున్నాయి. స్టార్స్, కేక్స్, క్యాండిల్స్, బెల్స్, క్రిస్మస్ తాత.. ఇలా అనేక బొమ్మలు గోటి మీదికి ఎక్కుతున్నాయి. వీటికి త్రీడీ ఎఫెక్ట్ కూడా ఇస్తున్నారు.

